UTF
ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్
A.P.UNITED TEACHERS' FEDERATION
చెన్నుపాటి భవన్, పాలపర్తివారి వీధి, విజయవాడ–520002
ఇ–మెయిల్: aputf1974@gmail.com; వెబ్‌సైట్: www.aputf.org; ఫోన్ నం.:0866-2973763

Shaik Sabjee 9440016343

P. Babu Reddy 9490300650

ప్రచురణార్థం

తేది: 19.03.2020

# ఏవిఎస్ స్ఫూర్తితో సామాజిక కార్యక్రమాలు

**– యుటియఫ్**

యుటియఫ్ వ్యస్థాపక ప్రధానకార్యదర్శి అమరజీవి అప్పారి వెంకటస్వామి 19వ వర్ధంతి మార్చి 21వ తేదీన ఎప్పటిలాగే అన్ని శాఖలు జరపాలి.

అయితే నేడు దేశంలో, రాష్ట్రంలో కరోనా ప్రభావం వల్ల హైఅలర్ట్ ప్రకటించారు. అత్యంత ప్రమాదకరమైన వాతావరణం ఏర్పడనుంది. కరోనా మహమ్మారి ప్రజల్ని తీవ్ర ఆందోళనలకు గురి చేస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నా ప్రజల్లో చైతన్యం కల్పించడం కోసం ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు షేక్ సాబ్జీ, పి.బాబురెడ్డి, అప్పారి వెంకటస్వామి గారి స్ఫూర్తితో సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

అమరజీవి వెంకటస్వామి గారు తన జీవితాంతం ఉపాధ్యాయుల కోసమే కాదు, సమాజం, పేద ప్రజల కోసం సామాజిక స్పృహతో పనిచేయాలని చెప్పడమేకాదు ఆచరణలో చేసి చూపారు.

అందుకే ఏవిఎస్ గారి 19వ వర్ధంతి సందర్భంగా ఈసారి ఎక్కువమందితో సామూహిక సమావేశాలు కాకుండా కార్యాలయాల్లో నివాళులర్పించాలి. ఏవిఎస్ గారి స్ఫూర్తితో 21వ తేదీన యుటియఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు కరోనా వ్యాధిపై విద్యార్థుల్లో, గ్రామాల్లో ప్రజల్ని చైతన్యపరిచే కార్యక్రమాలు నిర్వహించాలి.

కరోనా పట్ల జాగ్రత్తలు గురించి కరపత్రాలు పంపిణీ, మాస్కులు పంపిణీ లాంటి కార్యక్రమాలు చేపట్టాలని యుటియఫ్ పిలుపునిస్తోంది.

మండల, పట్టణ, జిల్లా శాఖలు అన్ని మార్చి 21వ తేదీన సామూహికంగా గుమిగూడకుండా, ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించుకోవాలని తెలియజేశారు.

ఇట్లు
భవదీయులు

(షేక్ సాబ్జీ)
అధ్యక్షులు

(పి.బాబురెడ్డి)
ప్రధానకార్యదర్శి